అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జనవరి 31: కాలనీల్లో అస్తవ్యస్తంగా మారిన రోడ్లను పునరుద్ధరించి వాహనదారులు, పాదచారుల ఇబ్బందులను తొలగింపజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి రాజరాజేశ్వరికాలనీ, పవనగిరికాలనీ ఫేజ్-3, శివంహిల్స్‌కాలనీల్లో నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీరోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో కాంట్రాక్టర్లు చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలు పర్యవేక్షించుకుని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలన్నారు. కాలనీల్లో రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న ర్యాంపులు, చెట్లను ప్రజలు స్వచ్ఛందంగా తొలగించుకుని వాహనదారుల ప్రయాణాలు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు హరిప్రసాద్, మాధవ్, శ్యాంసుందర్, నర్సింహులు, హరినాథ్ నేత, కొండ శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, శ్రీను, రత్నాకర్, నాయకులు ప్రమోద్, కొండల్, పారంద సాయి, శ్రీధర్‌గౌడ్, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేద జంటకు వివాహం

ఎల్బీనగర్, జనవరి 31: మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో కొత్తపేట నాగేశ్వర్‌రావు కాలనీలోని శ్రీ ధ్యాస ఆంజనేయస్వామి దేవాలయంలో పేద జంట సుమన్, మౌనిక వివాహం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పవన్‌కుమార్, మొగుళ్లపల్లి యువసేన చైర్మన్ మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా అతిథులుగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. సచిన్, సంధ్య, తుమ్మల బాల్‌రెడ్డి, సత్యనారాయణ, ఆనంద్, పవన్, ఇమ్మడి నారాయణ. విజయ్, బొడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా బిల్లులు

- మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు రూ.25 లక్షల కేటాయింపు
- వీధి విక్రయ సమీకృత అంగడి స్థలంలో క్యాంటీన్ల ఏర్పాటు
- సదరు వ్యాపారుల ఆందోళన
- త్వరలో రోడ్డు విస్తరణలో పోవడం ఖాయమని ఆరోపణలు

వీధి విక్రయ దారుల సమీకృత అంగడి పైన మహిళా శక్తి క్యాంటీన్ నిర్మిస్తున్న దృశ్యం

బడంగ్‌పేట, జనవరి31: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో సారెడు పనికి బారెడు బిల్లు పెడుతున్నారు. మహిళా శక్తి క్యాంటీన్ల కోసం గత కౌన్సిల్ తీర్మానంలో రూ.25 లక్షలు కేటాయించారు. కాగా మహిళా శక్తి క్యాంటీన్లు ఎక్కడ ఏర్పాటు చేశారో అధికారులకు తెలియడం లేదు. క్యాంటీన్లు ఎందుకు ఏర్పాటు చేయించలేదని కలెక్టర్ మందలించినట్లు తెలిసింది. గాంధీనగర్ చౌరస్తాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీధి విక్రయదారుల సమీకృత అంగడిని ఏర్పాటు చేసిన చోట మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయించాలని నిర్ణయించారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి కోసం ఐదు లక్షల రూపాయలతో నిర్మాణం చేయించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయించడానికి వీధి విక్రయ దారుల సమీకృత అంగడీలను తీసుకోవడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ పక్కనే ఉన్న స్థలంలో పెద్ద భవనంలోనే మహిళా శక్తి క్యాంటీన్ పెడుతున్నట్లు తెలిసింది. చివరకు ఆ భవనం సబ్ రిజిస్టార్ కార్యాలయానికి కేటాయిస్తున్నట్లు అప్పట్లో ప్రచారం సాగింది. శంకుస్థాపన శిలాఫలకాలలో మాత్రం మహిళా శక్తి క్యాంటీన్‌గానే నామకరణం చేశారు. చివరకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీధి విక్రయ దారుల సమీకృత అంగడీలోనే ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి రెండు రోజుల నుంచి అధికారులు హడావుడి చేస్తున్నారు. అంగడీపై నుంచి రేకులు వేసి ఉన్నదానికి మెరుగులు దిద్దుతున్నారు. దీంతో అధికారులు అందుబాటులో ఉన్న వీధి విక్రయ దారుల సమీకృత అంగడీని ఎంచుకున్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు పెట్టాలని నిర్ణయించుకొని పాత దానికి పూతలు పూస్తున్నారు. ప్రస్తుతం అందులో వ్యాపారం చేసుకుంటున్న వారిని కాదని కొత్త క్యాంటీన్లకు తెర లేపడం పై సదురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వారు మున్సిపల్ అధికారులను కలిసి తాము ఉంటున్నామని, చిన్న చితక వ్యాపారం చేసుకుంటున్నామని అధికారులకు విన్నవించారు. అధికారులు వినకుండా వారిని వెల్లగొట్టి క్యాంటీన్లు పెట్టడానికి సిద్ధమ య్యా రు. రూ.25 లక్షలు కేటాయిస్తు తీర్మాణి ంచారు. అంగడీలో ఏర్పాటు చేయ బోయే క్యాంటీన్‌కు మాత్రం రూ.5లక్షలు కేటాయించినట్లు సమాచారం. వీధి విక్రయ దారుల సమీకృత అంగడీని చిన్న చిన్న మార్పులు మాత్రమే చేస్తున్నారు.

గాంధీనగర్ చౌరస్తాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీధి విక్రయ దారుల సమీకృత అంగడి

రోడ్డు విస్తరణలో పోతుందని...

రోడ్డు విస్తరణలో పోతుందన్న ఉద్దేశంతోనే ఇతర ప్రాంతానికి మార్చడానికి ఐరన్‌తో వీధి విక్రయ దారుల సమీకృత అంగడీని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దాన్ని మరింత ముందుకు జరిపి మహిళా శక్తి క్యాంటీన్ కోసం ఏర్పాటు చేస్తున్నారు. నిత్యం జనం రద్దీతో ఉంటుంది. అందులో భాగంగానే రోడ్డు విస్తరణ చేశారు. బడంగ్‌పేట నుంచి నాదర్‌గుల్ వరకు మధ్యన డివైడర్ ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన టెండర్ వేసి కొంత మేరకు పనులు చేశారు. డివైడర్ ఏర్పాటు చేసి రోడ్డు విస్తరణ చేస్తే క్యాంటీన్ పోవడం ఖాయం. దీనికి కోసం అధికారులు లక్షలు ఖర్చు చేయడం పై విమర్శలు వస్తున్నాయి.

గాంధీనగర్ చౌరస్తాలో..

గాంధీనగర్ చౌరస్తాలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయిస్తున్నాం. అన్ని మున్సిపాలిటీలలో ఇందిరమ్మ స్త్రీ శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. బడంగ్‌పేటలో చేయలేదు. త్వరగా పూర్తి చేయాలని డీఈలకు చెప్పాం. నిధుల సంగతి డీఈలను అడగండి. త్వరగా పూర్తి చేయిస్తాం.

– సరస్వతి,కమిషనర్

జ్ఞాపకాలను నెమరువేసుకొని..

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

కందుకూరు, జనవరి 31: మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1994-95 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం ఇబ్రహీంపట్నం లోని ఆర్చిడ్ రిసోర్ట్స్‌లో సమావేశమయ్యారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరి కొకరు ఆప్యాయంగా పలకరించుకొని రోజంతా ఉత్సాహంగా గడిపారు. వినోభానగర్‌లో గల మాత, పితా, వృద్ధాశ్రమానికి, స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్, మూగ, చెవిటి అనాథలకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఉపాధ్యాయులు జంగయ్య, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్ రావు, వెంకట్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, రాధాకృష్ణ మూర్తి, రాజు, దుబ్బాక రాంచంద్, డాక్టర్ జైపాల్‌రెడ్డి, రాములు, బాలనర్సింహ, అరవిందర్‌రెడ్డి, పవన్‌కుమార్, దేవదాసు, జంగయ్య, అమృత, కరణ్, అలివేలు, కవిత, సుమలత, జయంతి, ప్రమోద లక్ష్మి, రజిత, మాధవి పాల్గొన్నారు.

పీజీ వన్‌టైం చాన్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంసీజే, ఎంలిబ్ఎస్సీ కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్‌టైం చాన్స్ పరీక్షలను ఈనెల 5వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఐదేళ్ల ఎంబీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీబీఏ/ఎంబీఏ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT NALGONDA
I.A.NO. 14 OF 2025
IN
I.A.NO. 704 OF 2023
IN
O.S.NO. 370 OF 2015
Between:
Pinnapureddy Jayamma, W/o. Linga Reddy (D/o. Late Kancherla Peddaiah @ Peddi Reddy), Age 58 Years, Occ:House Maker, R/o. H.No.4-1-189/NP/190/SP, Bagh Hayath Nagar, R.R.Dist.
... Petitioner/Plaintiff
AND
1) Kancherla Ranga Reddy, S/o. Peddaiah @ Peddi Reddy (Since died) his L.Rs.Prop.D-7 to D-10.
2) Kancherla Shankar Reddy, S/o. Late Peddaiah @ Peddi Reddy, Age 67 Yrs. Occ: Agriculture R/o. Near Ramakrishna Theatre, Chityala (V) & (M), Nalgonda (Dist) -508 114.
3) Kancherla Andalamma, W/o. Late Narsimha Reddy, (since died).
4) Kancherla Nagarjuna Reddy, S/o. Late Narsimha Reddy, Age 48 Yrs. Occ: RTC Driver,
5) Kancherla Ravinder Reddy, S/o. Late Narsimha Reddy, Age 46 Yrs. Occ: Business (D-3 to D-5 R/o. H.No.2-3-329, Road No.6/1, Sai Nagar, Alkapuri, Nagole, R.R.Dist.
6). Muddasani Sunitha, W/o. Srinivas Reddy, Age 47 Yrs., Occ: House Maker, R/o. H.No.5-431, Main Center, Kushaiguda, Road No.2, R.R.Dist. - 500068.
... Respondents/ Proposed Defendants No.2 to 6
7) Kancherla Ananthamma, W/o. Late Kancharla Ranga Reddy, Age 61 Yrs. Occ: House Maker,
8) Kancherla @ Malipeddi Jyothi Reddy, D/o. Late Kancherla Ranga Reddy, W/o. M.Raghu Reddy, Age 43 Yrs., Occ: Legal Practitioner,
9) Kancherla @ Madadi Deepa, D/o. Late Kancherla Ranga Reddy, W/o. M.Madhusudhan Reddy, Age 42 Yrs. Occ:Govt.Employee,
10) Kancherla Geetha, D/o. Late Kancherla Ranga Reddy, W/o. Shobhan Kumar, Age 40 Yrs. Occ: House Maker, (D-7 to D-10 R/o. H.No.2-3-330/4, Near Saibaba Temple, Road No.6, Sai Nagar Colony, Alkapuri, Nagole, R.R.Dist. -500068.
.... Respondents / Proposed Defendants 7 to 10
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పైన పేర్కొన్న పిటీషనర్/ప్లేయింటిఫ్ మీపై స్థానిక గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పార్టీషన్ దావా వేయడం జరిగింది. అందులో Respondents/Proposed Defendants 7 to 10 గా మిమ్మల్ని చేర్చడం జరిగింది. ఇందులో Respondents/Proposed Defendants 7 to 10 మీకు ఎస్సైసార్ కోర్టు నుండి నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకొనడం లేదు. కావున కోర్టు వారి ఆర్డర్ ప్రకారం మీరు తేదీ:15.02.2025, ఉదయం గం॥10.30 నిలకు పైన పేర్కొన్న కోర్టులో మీరు వ్యక్తిగతంగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ యొక్క సమాధానం తెలుపుకోవాల్సి ఉంటుంది. లేనియెడల ఇట్టి కేసు మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడును.
//కోర్టువారి ఆనుమతితో//
ఇట్లు
(కట్ట సూర్యనంబత్)
అడ్వకేట్
ఇంటి నెం.6-7-217, శివాజీనగర్,
నల్లగొండ-508001
సెల్ నెం.9885024976
తేదీ: 31-01-2025
స్థలం: నల్లగొండ

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT NALGONDA
I.A.NO. 15 OF 2025
IN
I.A.NO. 705 OF 2023
IN
O.S.NO. 370 OF 2015
Between:
Pinnapureddy Jayamma, W/o. Linga Reddy (D/o. Late Kancherla Peddaiah @ Peddi Reddy), Age 58 Years, Occ: House Maker, R/o. H.No.4-1-189/NP/190/SP, Bagh Hayath Nagar, R.R.Dist.
... Petitioner/Plaintiff
AND
1). Kancherla Ranga Reddy, S/o. Peddaiah @ Peddi Reddy (Since died) his L.Rs.Prop.D-7 to D-10.
2). Kancherla Shankar Reddy, S/o. Late Peddaiah @ Peddi Reddy, Age 67 Yrs. Occ: Agriculture R/o. Near Ramakrishna Theatre, Chityala (V) & (M), Nalgonda (Dist) -508 114.
3). Kancherla Andalamma, W/o. Late Narsimha Reddy, (since died).
4). Kancherla Nagarjuna Reddy, S/o. Late Narsimha Reddy, Age 48 Yrs. Occ: RTC Driver,
5). Kancherla Ravinder Reddy, S/o. Late Narsimha Reddy, Age 46 Yrs. Occ: Business (D-3 to D-5 R/o. H.No.2-3-329, Road No.6/1, Sai Nagar, Alkapuri, Nagole, R.R.Dist.
6). Muddasani Sunitha, W/o. Srinivas Reddy, Age 47 Yrs., Occ: House Maker, R/o. H.No.5-431, Main Center, Kushaiguda, Road No.2, R.R.Dist. - 500068.
... Respondents/ Proposed Defendants No.2 to 6
7). Kancherla Ananthamma, W/o. Late Kancharla Ranga Reddy, Age 61 Yrs. Occ: House Maker,
8). Kancherla @ Malipeddi Jyothi Reddy, D/o. Late Kancherla Ranga Reddy, W/o. M.Raghu Reddy, Age 43 Yrs., Occ: Legal Practitioner,
9). Kancherla @ Madadi Deepa, D/o. Late Kancherla Ranga Reddy, W/o. M.Madhusudhan Reddy, Age 42 Yrs. Occ:Govt.Employee,
10). Kancherla Geetha, D/o. Late Kancherla Ranga Reddy, W/o. Shobhan Kumar, Age 40 Yrs. Occ: House Maker, (D-7 to D-10 R/o. H.No.2-3-330/4, Near Saibaba Temple, Road No.6, Sai Nagar Colony, Alkapuri, Nagole, R.R.Dist. -500068.
.... Respondents / Proposed Defendants 7 to 10
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పైన పేర్కొన్న పిటీషనర్/ప్లేయింటిఫ్ మీపై స్థానిక గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పార్టీషన్ దావా వేయడం జరిగింది. అందులో Respondents/Proposed Defendants 7 to 10 గా మిమ్మల్ని చేర్చడం జరిగింది. ఇందులో Respondents/Proposed Defendants 7 to 10 మీకు ఎస్సైసార్ కోర్టు నుండి నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకొనడం లేదు. కావున కోర్టు వారి ఆర్డర్ ప్రకారం మీరు తేదీ:15.02.2025, ఉదయం గం॥10.30 నిలకు పైన పేర్కొన్న కోర్టులో మీరు వ్యక్తిగతంగా గానీ లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ యొక్క సమాధానం తెలుపుకోవాల్సి ఉంటుంది. లేనియెడల ఇట్టి కేసు మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడును.
//కోర్టువారి ఆనుమతితో//
ఇట్లు
(కట్ట సూర్యనంబత్)
అడ్వకేట్
ఇంటి నెం.6-7-217, శివాజీనగర్,
నల్లగొండ-508001
సెల్ నెం.9885024976
తేదీ: 31-01-2025
స్థలం: నల్లగొండ

అన్నప్రసాద వితరణకు విరాళం

ఆర్కేపురం, జనవరి 31 : ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీలోని శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయ పుష్కర కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే పుష్కర కుంభాభిషేక మహోత్సవాలకు అన్న ప్రసాద వితరణకు సామాజిక సేవా వేత్త చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి రూ.2లక్షల రూపాయలను కమిటీ ప్రతినిధులకు శుక్రవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అడగగానే తమ దేవాలయ సముదాయానికి భారీ విరాళాన్ని అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి, జీవితంలో ఉన్నత విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు వర ప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, రమణయ్య, కాలనీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పాము యాదగిరి, మధుసూదన్, సుబ్బా రావు, పెద్దపూర సైదులు, రాజు, రఘు, మోహన్‌రెడ్డి, నగేశ్, విప్లవ్ తదితరులు ఉన్నారు.

అనుమతిలేని కళాశాలను సీజ్ చేయాలి

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్

హయత్‌నగర్, జనవరి 31 : అనుమతులు లేని శ్రీచైతన్య కళాశాలను వెంటనే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం హయత్‌నగర్‌లో ఆయన మాట్లాడుతూ అబ్దుల్లా పూర్‌మెట్ మండలం, కోహెడలో ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీచైతన్య కళాశాల నడుస్తుందన్నారు. దీనిపై సంబంధిత అధికారులు కళ్లు మూసుకుని ఉన్నారని, విద్యార్థుల వద్ద లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు. వీటిపై డీఐఓ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో అనుమతులు లేని కళాశాలలు గుర్తించి వెంటనే సీజ్ చేయాలని డిమాండ్‌చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు, సాయి, ప్రణయ్ పాల్గొన్నారు.

బీఈడీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 21వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 22వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూడొచ్చని తెలిపారు.

గుర్రెపు డెక్కను తొలగించాలి

ఉప్పల్, జనవరి 31 : చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను కార్మికులతో తీయించడం సరికాదని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.ఎన్.బోస్ అన్నారు. నాచారంలోని ఎర్రకుంట చెరువును సీపీఐ బృందం శుక్రవారం పర్యటించింది. ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు తెలుసుకొని, గుర్రపుడెక్కను యాంత్రిక పద్ధతిలో తొలగించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్‌రావు, కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, సీపీఐ నాచారం డివిజన్ కార్యదర్శి కృపాకర్, మురళి పాల్గొన్నారు.

ఆయుష్‌ను సందర్శించిన ఒడిశా విద్యార్థులు

ఆయుష్ సంస్థను సందర్శించిన ఒడిశా హోమియోపతిక్ వైద్య కళాశాల విద్యార్థులు

సైదాబాద్: గడ్డి అన్నారంలోని జాతీయ భారతీయ వైద్య పరంపర (ఆయుష్) సంస్థను శుక్రవారం ఒడిశా భువనేశ్వర్ డాక్టర్ అభిన చంద్ర హోమియోపతిక్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్‌కు చెందిన 4వ సంవత్సరం బీహెచ్ఎంఎస్ చదువుతున్న వైద్య విద్యార్థులు సందర్శించారు. ప్రొఫెసర్ డాక్టర్ ప్రియా సత్పతి, డాక్టర్ దేబాస్మిత దాస్ పర్యవేక్షణలో 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆయుష్‌కు వచ్చి పలు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ విద్యార్థులకు సంస్థ పనితీరును, గ్రంథాలయంలోని పురాతన, సంగ్రహాలయంలోని తాళ పత్ర గ్రంథాలు, వైద్య చికిత్స చరిత్ర సంబంధించిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిస్పో రంజన్ దాస్, డాక్టర్ అష్వాక్ అహ్మద్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సంతోష్ మానే, మురళి మనోహర్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

ఆర్కేపురం, జనవరి 31 : జాతీయ కాపు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గంధం రవికేశవ నాయుడు నియమితులయ్యారు. శుక్రవారం జాతీయ కాపు సంఘం కార్యాలయంలో సంఘం వ్యవస్థాపకుడు కర్ణ మురళీకృష్ణ నాయుడు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికేశవ నాయుడు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కాపు సంఘం బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. సమస్యలను ఎప్పటికప్పుడు సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు . తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నల్లబెల్లం, నవసాగర్ ధ్వంసం

నల్లబెల్లం, నవసాగర్‌ను మూసీనదిలో పారబోస్తున్న ఎక్సైజ్ పోలీసు

హయత్‌నగర్, జనవరి 31 : నాలుగు వేల కిలోల నల్లబెల్లం, నవసాగర్‌ను ధ్వంసం చేసిన సంఘటన హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్‌హెచ్ఓ ధన్వంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన నాలుగు వేల కిలోల నల్లబెల్లం, నవసాగర్(ఆలం)ను గౌరెల్లి వద్ద మూసీనదిలో ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరళ, కానిస్టేబుల్ రమేశ్, శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

యువత గద్దర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

గద్దర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి

బడంగ్‌పేట్, జనవరి 31 : ప్రజాస్వామ్య యుతంగా ఉద్యమం చేస్తేనే రాజ్యాధికారం సాధ్యమని భావించే గద్దరన్న కాంగ్రెస్ పార్టీలో చేరారని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం దివంగత నేత గద్దర్ జయంతి ఉత్సవం సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాంస్కృతిక బృంద కార్యక్రమంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజం అభివృద్ధి చెంది బీదత్వం లేని కుటుంబాలుగా మారాలని తెలిపారు. ఓటు హక్కుతో మార్పు సాధ్యమని ఆఖరి జీవితంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పారు. గద్దరన్న స్ఫూర్తిని కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ట్యూషన్‌కు వెళ్లి వస్తున్న విద్యార్థులపై దాడి

మలక్‌పేట, జనవరి 31: ట్యూషన్‌కు వెళ్లి తిరిగి వస్తున్న ఇద్దరు విద్యార్థులను అడ్డగించి దాడిచేసిన యువకులపై మలక్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ నవీన్ కథనం ప్రకారం యాకత్‌పురా పోస్ట్ ఆఫీసు ప్రాంతానికి చెందిన సయ్యద్ దబీర్ హుస్సేన్ ఫరాజ్, తన స్నేహితుడైన హుస్సైన్‌తో కలిసి గురువారం రాత్రి 8.15 గంటలకు దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్‌వద్ద ట్యూషన్‌కు వెళ్లి తిరిగి బైక్‌పై వస్తుండగా, ముంతాజ్ కళాశాల వద్ద అడ్డగించిన అస్గర్, అతడి స్నేహితులు లాడుతూ తల, మెడ, ముఖం, చేతులు, కాళ్లపై దాడి చేశారు. దీంతో సయ్యద్ దబీర్ హుస్సేన్ ఫరాజ్, హుస్సైన్‌లకు మెడ, తలకు గాయాలవటంతో వారు శుక్రవారం మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ నవీన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

అజిత్(ఫైల్)

హయత్‌నగర్, జనవరి 31 : ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...హయత్‌నగర్ మండలం, మన్సూరాబాద్ డివిజన్‌లోని సీఎస్ఆర్ కాలనీలో అజిత్, వృత్తి రీత్యా లేబర్ పనులు చేస్తుంటాడు. అతడి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు అజిత్, ఇంట్లోని భార్య బెనబాయ్ నవరంగ్‌తో గొడవపడి బయటికి వెళ్లాడు. అతడి వద్ద ఉన్న ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు అతడి ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా దొరకలేదు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిని విక్రయించిన నిందితుల అరెస్ట్

వనస్థలిపురం, జనవరి 31